# నాగజాతి పాము - మనిషి పాపాలు

పాములలో అతి విశిష్ట లక్షణాలు కల్గిన పాము త్రాచుపాము. దీనికే నాగపాము అందురు. త్రాచు లేదా నాగపామును చంపడం మహాపాపం. ఈ పాపం మనిషి వంశాలలో ఏడు తరాల ప్రభావం చూపుతుంది. జాతకంలో కాలసర్పదోషం ఉన్నవార్ని ఈ పాము దోషం వెంటాడుతుతుంది. అట్టి జాతక దోష నివారణకు కాళహస్తి దేవాలయంలో సర్పదోషనివారణ పూజ చేస్తుంటారు. ఈ సర్పదోషం ఎంత అధికంగా ఉన్నది? అంటే అది ఏ స్థాయిలో దోషం కల్గిస్తుందనేది అనుభవజ్ఞులైన జ్యోతుష్యులకు తెలుస్తుంది. సాధరణంగా ఈ సర్పదోషం మనిషి యొక్క నేత్రాలను లేదా వైవాహిక జీవన సంతోషాలను సంతానాన్ని, దోషపూరితం చేస్తుంది.

భార్య గర్భం దాల్చిన సమయంలో ఆమె భర్త త్రాచుపాముని చంపిన యడల ఆ గర్భం నిలవదు లేదా జన్మించిన సంతానం సర్పమోము రూపురేఖలతో జన్మిస్తున్నారు. ఈ విధమైన కేసుని నేను నా వృత్తి జీవనంలో చూచాను.

తన భర్త అడవి ఘాట్‌రోడ్‌లో రోడ్డుకి అడ్డంగా పడుకొని ఉన్న పెద్ద నాగుపాము మీద నుండి తన లారీ నడిపిన పాపానికి ఆస్త్రీకి ఏ ఒక్క గర్భం నిలవలేదు. ఇది నా వృత్తిలో నా దృష్టికి వచ్చిన ఒక కేసు.

భోజనం చేస్తుండగా గృహంలోకి వచ్చిన మగ త్రాచుని చంపగా కేవలం గంట తేడాలో ఆడ త్రాచు పాము రాగా దానిని ఆ మరుసటి రోజున దొడ్డిలో గడ్డిమొక్కలలో కదలాడిన త్రాచు పాము పిల్లలను చంపిన మహాపాపానికి ఆ దంపతుల మధ్య ఆకస్మిక వైరం ఆ దంపతులు విడిపోవడమేకాకుండా అతగాడు జైలు పాలైపోయాడు. ఆ పాముని చంపిన రోజు రాత్రి అతని కలలో పాము కన్పించి నాశనం చేస్తానని చెప్పడం ప్రతి రోజు అతనికి ఎదురుపడింది.

తన పెరట్లోకి వచ్చిన నాగుపాముని చంపిన నేరానికి అతగాడి కొడుకు, కూతురుల వివాహిక జీవనం పెళ్ళయిన సంవత్సరములోనే న్యాయస్థానానికి పెళ్ళి వైవాహిక జీవితం సంతోషాలు లేకుండా పోయినవి.

మనిషి చేసే కొన్ని మహాపాపాలలో ఒకటి హత్య, లేదా హత్యలు, స్త్రీ, హత్య, శిశుహత్య, ధనం చోరత్యం. గృహస్తుల ఉసురు. ఉసురు సపాదనలు. ఇలాంటివి చివరికి సర్పశాపంగా రూపొంది తరాలు వెంటాడి వంశాలను అతలాకుతలం చేసేస్తుంది. తాతగారు లేదా ముత్తాగారు చేసిన పాపాలకు మనవడు లేదా మునిమనముల జీవితాలు సర్వభ్రష్టత పొందడం, ఉన్మాదులు, లేదా జైలు శిక్ష జీవితాలు పొందడం. యివన్నీ పాపం పామై వెంటాడటం వలన జరుగును. తమిళ జాతివారు సుబ్రహ్మణ్యస్వామిని నిత్యం ఆరాధిస్తారు. ఈ సుబ్రహ్మణ్యేశ్వరుడు మనిషి యొక్క సర్ప శాపాన్ని నివారించగల్గుతాడు.

పాములను తరచూ చంపే యనాదులలో కొంతమంది వారివారి జీవన స్థితులు ఆనాడు, ఈనాడు ఎలా ఉన్నవి అంటాయనేది వేరే చెప్పనవసరం లేదు. పొలంలో తరచు మంచంపై మధ్యాస్తకాలం నిదురించే ఓ యువకుని తలవద్దకి తరచూ వచ్చి వెళ్తుచున్న నాగుము విషయం తెలుసుకొన్న ఆ యువకుడు మాటువేసి ఆ పాముని చంపడం జరిగింది. ఫలితంగా సంవత్సరం తిరకుండా ఆ యువకుడు హైటెక్ హాస్పటల్ సయితం గుర్తు పట్టని వ్యాధితో మరణించిన సంఘటన ఒకటి జరిగింది.మనిషికి స్వప్నంలో నల్లపాము కరచినట్లు కలవస్తే, త్వరితకాలంలో ఆ మనిషి మరణం లేదా తీవ్ర అనారోగ్యం పొందుతాడు. పాముల గుంపు మనిషిని వెంటాడు చున్న యెడల అతగాడ్ని అతని గత జన్మ పాపాలు వెంటాడుచున్నాయని అర్థం. అతి తెల్ల పాము వచ్చి అతనితో ఆడుకొంటున్నట్లూ స్వప్నం వస్తే రాబోయే అదృష్టరోజులని గుర్తించవచ్చు. మనిషి గత జన్మ లేదా ఈ జన్మ పాపాలు, వంశ శాపాలు నాగుపామై తరిమి తరిమి వెంటాడి వెంటాడి జీవన గతులను మార్చివేయును.

అంచేతనే నాగుపాము యొక్క విశిష్టతను మనిషి గ్రహించాలనే ఉద్దేశ్యంతోను, గత జన్మ పాపాలను క్షమించమని వేడుకొడానికి తమను రక్షించమని మనిషి వేడుకొనే పూజే నాగుల చవితి. ఇది హైందవజాతి యొక్క అద్భుత దైవజ్ఞానం, కర్మజ్ఞానం.

అవకాశం దొరికినదికదా అని అమాయకులను నిర్దాక్షిణ్యంగా చంపే వ్యక్తులకు ఈ నాగ శాపం ప్రాప్తిస్తుంది.

హత్యా రాజకీయాలతో తాత్కాలికంగా పదవులు ప్రాప్తిస్తాయి. అతదుపరి వారి వారి వంశాలు నాగశాపానికి గురై భయంకర కర్మ జీవివితాన్ని పొందుతారు. మనకు రోడ్లుపై కన్పించే పిచ్చివాళ్ళు భయంకర వ్యాధిగ్రస్తులంతా వారివారి వంశాలలో ఒకనాటి పెద్దలు చేసిన పాపాలకు ప్రతిరూపాలు.